


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



గురువారం | 10 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


# సంప్రదాయాలకు పెట్టింది పేరు ఆదివాసిలు

## భద్రాచలంలో ఆదివాసిలతో జిల్లా కలెక్టర్




**భద్రాచలం, ఆగస్టు 9 (మనం న్యూస్):** ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో నిలువుటద్దం ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు.బుధవారం నాడు భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ,గంటల దొర, మల్లు దొర ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ప్రపంచంలో 7 భాషలు ఉన్నాయని 90 శాతం భాషలు ఆదివాసి కి సంబంధించిన వని, భాషలు లేని ఆదివాసీలు5 శాతం మాత్రమే ఉన్నారని ఆదివాసీలు తక్కువ మంది మాత్రమే భాషలో మాట్లాడతారని ఇలా ఉండడం వల్ల మన భాష సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దాదాపు పది కోట్ల మంది జనాభా తెలుగు మాట్లాడతారని, అమెరికా దేశం వారు కూడా తెలుగు నేర్చుకొని మాట్లాడడానికి ప్రయత్నిస్తారని, అయినా వారి సాంప్రదాయాన్ని భంగం కలిగించుకోరని ఆదివాసి కుటుంబాలు వారి పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కృతి సాంప్రదాయాలు భాషలోని ప్రాముఖ్యతను తల్లిదండ్రులు నేర్పించాలని అన్నారు. ఆదివాసి గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు సంప్రదించ వచ్చని, ఆదివాసి గిరిజనుల కోసం తప్పనిసరిగా వారి జీవనోపాధికి కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్ వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు ,వసతిగృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్, పిఓగా కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు సన్మానించారు. అలాగే పదో తరగతిలో ఏ గ్రేడ్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంకంపాలెం హెచ్ఎం వెంకటేశ్వర్లు, డి గొల్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి కి ప్రత్యేకంగా ఐసిడిఏపీఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు,ఎక్స్ ఎంపీ మీడియం బాబురావు, గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర ,పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్ మూర్తి, సుధారాణి ,అరుణ ,వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ద్రోహి కేసీఆర్...!

- విశ్వ విద్యాలయాన్ని సాధించడంలో విఫలం
- గిరిజన బంధు పథకం హామీ బుట్ట దాఖలు
- తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఇల్లందు నియోజకవర్గంలో పర్యటన
- ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా నివాళి

**ఇల్లందు, ఆగస్టు 9(మనం న్యూస్) :** గిరిజన ద్రోహి కేసీఆర్ అని... గిరిజన విశ్వ విద్యాలయాన్ని సాధించడంలో కేసీఆర్ విఫలం అయ్యాడని తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలో బుధవారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తో కలిసి ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఇల్లందు పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంప్రదాయ జెండాను ఎగురవేసి కొమరం భీం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ అడువుల విస్తీర్ణాన్ని పెంచే 2లో..

# తొమ్మిదేండ్ల పాలనలో కేంద్రం అన్ని రంగాల్లో విఫలం

### రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
### అవిశ్వాస తీర్మానానికి బలపరుస్తున్నాం
### లోక్‌సభ చర్చలో బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ



**ఖమ్మం, ఆగస్టు 9(మనం న్యూస్):** తొమ్మిదేండ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు విమర్శించారు. మోడీ సర్కారుపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ తరపున ఆయన బుధవారం సభలో మాట్లాడారు. తొలుత అవిశ్వాస తీర్మానానికి మద్ధతు తెలుపుతున్నట్టు వెల్లడించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైందని. దేశంలో చిన్న, పెద్ద రాష్ట్రాలు వున్నాయని అన్నారు. అయితే, కేంద్రం కొన్ని రాష్ట్రాలకే సహకారం అందజేస్తుందని చాలా రాష్ట్రాలకు ఏమాత్రం సహకారం ఇవ్వడం లేదన్నారు. కేంద్రం ప్రతి ఒక్క రాష్ట్రాన్ని సమ దృష్టితో చూడాలన్నారు. రాష్ట్రాల భద్రత కేంద్రం బాధ్యత అని గుర్తు చేశారు. గత తొమ్మిది సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తారని, ఇదే సభలో ప్రవేశపెట్టి అమలు చేసిన విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. విభజన హామీలలో భాగంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి అంటే అక్కడ వ్యాగన్ రిపేర్ యూనిట్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టర్ గుజరాత్, 2లో..

# ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి

## – కుమ్రంభీంకు ఘననివాళి



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (మనంప్రతినిధి) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం జూలూరుపాడు మండలం లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి సంప్రదాయ నృత్యాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జూలూరుపాడు ప్రధాన రహదారిపై ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలదండలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాలు రంగాల్లో ఉన్న ఆదివాసి సంఘ నాయకులు పాల్గొని మాట్లాడుతూ, అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కతి, సంప్రదాయాల ను కాపాడటం కోసం ఆగస్ట్ 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని సూచించారు. అందుకు గాను 1994 ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించారని అన్నారు. ప్రతి సంత్సరం ఆగస్టు 9 న ఐక్య రాజ్య సమితి ఒక శీర్షిక ప్రకటిస్తారని ఈ సారి 2023 ను ' స్వయం నిర్ణయాధికారం కోసం స్వదేశీ యువత మార్పుకు ఏజెంట్లు ' గా శీర్షిక వాతావరణ చర్య, న్యాయం కోసం అన్వేషణలో వారి అంకిత భావ ప్రయత్నాలను గుర్తిస్తూ యువత నిర్ణయం తీసుకోవటం లో పునరుద్ఘాటిస్తుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసీ యువత వారి హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని సూచించారు. రాష్ట్రంలో ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఏజెన్సీలో ఆదివాసి మనవడకు ముప్పు రాకుండా, సంస్కృతి సాంప్రదాయాలు పాడైపోకుండా ప్రభుత్వం సకల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకులు ఆదివాసీలపై కపట ప్రేమ చూపిస్తూ ఆదివాసీ ప్రాంత వనరులను దోచుకోవడం కోసం అడవుల నుండి ఆదివాసీలను వెళ్ళ గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రయత్నం మానుకోవాలని లేకుంటే ఆదివాసి సంఘాల అధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హక్కులు చట్టాలు సాధించు కోవటం కోసం ఆదివాసీలు ఇకనైనా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ అధికారి బుర్ర తిరుపతయ్య, ఏయూడబ్ల్యూసీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు, జిల్లా అధ్యక్షుడు పెండికెట్ల కృష్ణయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం నరసింహారావు దొర, ఏఈడబ్ల్యూసీపీ ఫైనాన్స్ సెక్రటరీ మల్కం స్వాములు, ఆదివాసి నాయకపోడు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగం నాగరాజు, సింగరేణి రిటైర్డ్ అధికారి ఆర్ఎం రామయ్య, మండల రైతు సంఘం సమన్వయ సమితి అధ్యక్షులు ఎదళ్ళపల్లి వీరభద్రం, అనంతరం సర్పంచ్ ఎదళ్ళపల్లి కళాశ్రీ, మాజీ వైస్ ఎంపీపీ కోడం సీతా కుమారి, కే మహేష్ ఆకులు ఉప సర్పంచ్, ఏన్కూరు మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, శంభునిగూడెం మాజీ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, సూరారం వైస్ సర్పంచ్ బచ్చల రోహిణి, ఏన్కూరు ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, కొమరం భీం మండల కమిటీ సోడా శ్రీరామ్, మడి రవి, తెల్లం మహేష్, బచ్చల లక్ష్మయ్య, కల్తి వెంకటేశ్వర్లు, సిద్ధబోయిన వెంకటేశ్వర్లు, సిద్ధబోయిన రామ్మూర్తి, దొడ్డ రామారావు, మల్కం వీరభద్రం, తాటి అరుణ్ కుమార్, బొర్ర పృథ్వీరాజ్, కాలం నరసింహారావు, కత్రం ప్రసాద్, బొర్ర సంజీవ్, గొట్టం ప్రసాద్ పాల్గొన్నారు.

# రామడుగు నర్సింహాచార్యులకు సన్మానం



**ఖమ్మం, ఆగష్టు 9(మనం న్యూస్) :** విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో విశ్వతపస్వి బ్రహ్మర్షి రామడుగు నర్సింహాచార్యులు వారు అమెరికాలో అష్టావదానిగా ప్రసంసలు పొందిన సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దోనోజు పరిపూర్ణాచార్యులు, ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ముఖ్య అతిథిగా అరుణాచల పంచలింగేశ్వర స్వామి అధిపతులు రుద్రాక్షస్వామి వారు హాజరయ్యారు.

# తొమ్మిదేండ్ల పాలనలో కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలించారని అన్నారు. ఐఐఎం ఇవ్వలేదని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి, ఆ హామీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు మంజూరు చేశారని, కానీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకపోవడానికి కారణం ఏంటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర విషయం ఎందుకు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని నిలదీశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రతి ఒక్క జిల్లాకు ఒక్కొక్క నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనీ గత 9 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ తో పాటు తాను కూడా పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశానని వివరించారు. లోక్ సభలో పలుమార్లు ఈ విషయమై మాట్లాడినట్టు గుర్తు చేశారు. అయినా, చట్ట ప్రకారం ప్రతి ఒక్క జిల్లాకు నవోదయ విద్యాలయాలు ఇవ్వాల్సి ఉండగా ఒక్కటి కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. ఐ.టి.ఐ.ఆర్ తెలంగాణ రాష్ట్రానికి మంజూరు అయితే దానిని రద్దు చేసి వేరొక్క రాష్ట్రానికి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం కక్ష్య పూరితంగా వ్యవహరించడం సరికాదు అన్నారు.

**తెలంగాణ రాష్ట్ర పథకాలను కేంద్రం కాపీ**

తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్నా కొన్ని పథకాలను కేంద్రం కాపీ కొట్టి అమలు చేస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం లోని రైతులకు రైతుబంధు ద్వారా ఎకరాకు పది వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నారని ఈ పథకాన్ని కేంద్రం కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ యోజన కింద ఎకరానికి 6 వేలు ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో పుట్టిన రైతు బిడ్డగా చిన్నప్పటి నుండి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు వరకు తాగునీటి కోసం ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. ఎండాకాలం వచ్చింది అంటే మార్చి నుండి జులై వరకు మంచి నీటి కోసం కష్టాలు వర్ణనాతీతం ఉండేదన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామన్నారు. ఇదే పథకాన్ని కేంద్రం కాపీ కొట్టిందనిహర్ ఘర్ జల్ పేరుతో ప్రవేశ పెట్టారన్నారు. ఇదే లోక్ సభలో పెద్ద రాష్ట్రాల్లో ఇంటింటికి తాగు నీరు అందిస్తున్న రాష్ట్రం ఏది అని ప్రశ్నిస్తే సంబంధిత మంత్రే సమాధానం ఇస్తూ ఇంటింటికి త్రాగు నీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని తెలిపారన్నారు. ఈ మిషన్ భగీరథ పథకానికి 24,000 కోట్లు నిధులు ఇవ్వాలి అని నీతి ఆయోగ్ సిఫారసు చేసిన నేటికీ నిధులు ఇవ్వలేదు అన్నారు. దేశం లో ప్రతి రాష్ట్రానికి హర్ ఘర్ జల్ పథకానికి నిధులు ఇస్తూ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం నిధులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.

దేశంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అన్నారు. ఇదే విధంగా కేంద్రం కూడా ప్రతి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన విషయంలో ప్రపంచంలో భారత్ తలదించుకోవాల్సి వస్తోందని సుప్రీంకోర్టు కూడా ముగ్గురు మాజీ జడ్జిలతో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. 15వ లోక్సభ సమయంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నపుడు కాశ్మీర్లో జరిగిన హింసపై అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని స్వర్గీయ సుష్మ స్వరాజ్తో పాటు మేము డిమాండ్ చేశామని అదే రీతిలో ఇప్పుడు మణిపూర్కు అఖిలపక్ష బృందాన్ని కేంద్రం తీసుకెళ్లాలి అని డిమాండ్ చేసారు. కేంద్రం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని అందుకే కేంద్రం పైన అవిశ్వాస తీర్మానానికి ఈ సందర్భంగా మద్దతు తెలుపుతున్నాము ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు : డిఎస్పి రెహమాన్

## – కొత్తగూడెంలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్
## – నంబర్ ప్లేట్లు లేని 100 వాహనాల సీజ్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (మనంప్రతినిధి) :** తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల ప్రకారం బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిఎస్పీ రెహమాన్ సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ కే.నరేష్ తమ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం ప్రధాన సెంటర్లో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి కొందరు వాహనదారులు యదేచ్ఛగా రోడ్లపైకి ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలను సుమారు 100 వాహనాలను పట్టుకొని ముందస్తు హెచ్చరికగా కొత్తగూడెం డిఎస్పి ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామన్నారు. వాహనదారులు నిబందలను అనుసరించి నడపాలని ప్రత్యేకంగా నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.చట్టం ముందు అందరూ సమానులే అని,నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి నైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రధానంగా పోలీస్ శాఖలో మార్పు రావాలని పోలీస్ స్టిక్కరింగ్ వేసుకుని నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ప్రత్యేకంగా సీజ్ చేసి సుమారు 2 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు పోలీస్ శాఖ నుంచే ప్రారంభం కావాలని, ప్రతి ఒక్క వాహనదారుడు నిబంధనలను పాటించే విధంగా తీసుకునే చర్యలలో భాగంగా పోలీస్ వాహనాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ వాహనాలు వల్ల అనేక తప్పిదాలు జరుగుతున్నాయని ఇతర రాష్ట్రాల నుండి వాహనాలను దొంగిలించి నంబర్ ప్లేట్లు లేకుండా కొందరు అసాంఘిక కార్యకాలపాలకు వినియోగిస్తున్నారని సూచించారు. చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నారని గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణాకు అలాంటి వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు.ఇలాంటి సందర్భంలోనే వాహనాల యజమానులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయనే ఉద్దేశ్యంతో ఈ స్పెషల్ డ్రైవ్ ను చేపట్టడం జరిగిందని అన్నారు. తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు కనిపించే పెట్టుకుని వాహనదారులు తిరగాలని సూచించారు.ద్విచక్ర వాహనాలను తల్లీదండ్రులు మైనర్లయిన తమ పిల్లలకు వాహనాలను ఇస్తున్నారని, అనుకోని ప్రమాదం జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులకు హెచ్చరించారు.నెంబర్ ప్లేట్లను టాంపెరింగ్ చేసినా,ఎలాంటి స్టిక్కర్లు అంటించినా రూ.2 వేలు జరిమానాబుధవారం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సారధ్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఎక్కువమంది పోలీస్ స్టిక్కరింగ్ చేసిన వాహనాలను పట్టుకున్నారు. నెంబర్ ప్లేట్ బిగించకుండా పోలీస్ స్టిక్కరింగ్తున్న వాహనాలకు ఒక్కొక్కదానికి రూ రెండు వేల రూపాయలు జరిమానాను విధించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల మేరకు రానున్న మూడు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను అమలు చేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వాహనాలను సైతం సీజ్ చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఎవరూ ఉల్లంఘించరాదని ప్రభుత్వ ఉద్యోగులైన జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# గిరిజన ద్రోహి కేసీఆర్...

(మొదటి పేజీ తరువాయి)

సాకుతో గిరిజనులను పోడుభూముల నుంచి బలవంతంగా తరిమేసాడన్నారు. గిరిజన బంధు పథకం హామీ ను అమలు చేయడంలో విఫలం అయ్యాడని విమర్శించారు. అదే విధంగా 12.49 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులను మోసం చేసాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీస్సులు, దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయంలో గిరిజనుల న్యాయ పరమైన డిమాండ్లన్ని సత్వరమే పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా ఇల్లందులోని మాణిక్యారం, పోలారం గ్రామాల్లో పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు ముక్తి కృష్ణ, తాటి భిక్షం, కోరం సురేందర్, పూనెం సురేందర్, సాంబ మూర్తి , సూర్యం, డానియల్, పులి సైదులు, సుదర్శన్ కోరి, గణేష్, మోకాల పోచాలు, గడ్డం మధుసూదన్ రెడ్డి, లక్కినేని సాయి, జెమిని వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# విద్యతోనే ఆదివాసీల అభివృద్ధి

## -- అన్ని రంగాలలో ముందుకు సాగాలి – ఘనంగా కొమరం ఆదివాసి దినోత్సవం



**కారేపల్లి, ఆగస్టు9 (మనం న్యూస్):** విద్యతోనే ఆదివాసీల అభివృద్ధి అని, ఆదివాసీల అన్ని రంగాలలో ముందుకు సాగాలని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి కొమరం భీమ్ విగ్రహం వరకు ఆదివాసీలు నృత్యాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం భీం, బిర్సాముండా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై పుష్పాల రామారావు ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాల గడిచినా ఆదివాసీలు తమ అస్తిత్వాన్ని నేటికి కాపాడుకుంటున్నారన్నారు. తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆదివాసీలను గుర్తించి ఈ రోజును ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఏర్పాటు చేయడం నిజంగా హర్షించాల్సిన విషయం అన్నారు. ఇదే రోజున క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన రోజు అని రెండు ఒకేరోజు రావడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పునెం శివరామ్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమానికి పోరాటం పరిచయం చేసిన బిర్సా ముండా, కొమరం భీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు ఎన్నో ఉద్యమాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని ప్రభుత్వాలు సైతం ఎప్పుడూ ఆదివాసీలను ఓటు బ్యాంకు గానే పరిగణించారు తప్ప వారి అభివృద్ధికి పాటుపడిన దాఖలాలు సరిగా లేవన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటిన కనీసం రోడ్డు మార్గాలు లేని ఎన్నో ఆదివాసి గూడాలు దర్శనమిస్తున్నాయన్నారు. ఇటీవల వర్షాలలో అటువంటి ఆదివాసి గుడాల ప్రజలే సర్వం కోల్పోయారని వారిని ఆదుకున్న దాఖలాలు ఇప్పటికీ లేవన్నారు. ఆదివాసీలలో ఇప్పుడిప్పుడే చైతన్యం మొదలైందని చట్టసభలలో సైతం ప్రవేశించి తమ హక్కులను సాధించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, అలేం లింగరాజు, ఏళ్ళబోయిన రాంప్రసాద్, కల్తీ రాంప్రసాద్ జిల్లా తుడం దెబ్బ కార్యదర్శి, పాయం మునిందర్, ఈసాల రాంబాబు, పొడెం నాగేశ్వర రావు,ఈసం నర్సయ్య, కోటేశ్వరరావు, ఈశం అరుణ సర్పంచ్,బొల్లి అప్పారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు, నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఆదివాసి చైర్మన్ గా గోపాల్ నాయక్



**కారేపల్లి, ఆగస్టు9 (మనం న్యూస్):** సింగరేణి మండలం ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ గా గోపాల్ నాయక్ కు బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ చైర్మన్ బెల్లయ్య నాయక్ నియమించినట్లు పేర్కొన్నారు. తనను మండల కాంగ్రెస్ ఆదివాసీ చైర్మన్గా నియమించినందుకు బెల్లయ్య నాయక్, రేవంత్ రెడ్డి, రేణుక చౌదరి, భట్టి విక్రమార్క, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తలారి చంద్రప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ గిరిజన మండలమైన సింగరేణిలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేయాలని గోపాల్ నాయక్ సూచించినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ వైపు చూస్తుందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సుదీర్ఘంగా పార్టీ అనుభవం కలిగిన గోపాల్ నాయక్ ను ఆదివాసి చైర్మన్గా నియమించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ మనియార్, పోలగాని శ్రీనివాసరావు, ఓం ప్రకాష్ బూబ్, ఇమ్మడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే అదివాసీల హక్కుల రక్షణ



**కారేపల్లి రూరల్, ఆగస్ట్ 9 (మనం న్యూస్):** పోరాటాలతోనే ఆదివాసీల హక్కుల రక్షణ కల్గుతుందని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ అన్నారు. బుధవారం కారేపల్లి మండలంలోని ఊటవాగు, పాటిమీదిగుంపు, ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సనాన్ని ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు, గిరిజన సంఘం పతాకాన్ని అవిష్కరిస్తూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలను అణచివేసే కుట్రలను చేస్తుందని విమర్శించారు. అదానీ, అంబానీ లకు సహజ వనరులను కట్టబెట్టే దురుద్దేశంతో మణిపూర్లో తెగల మధ్య బీజేపి చిచ్చుపెట్టిందన్నారు. కార్పొరేట్ దోపిడికి ఆదివాసీలు అడ్డుగా ఉన్నారని వారిని అడవుల నుండి తరిమివేసే చర్యలు చేపట్టుతున్నారన్నారు. ఆదివాసలీ ఐక్యంతోనే పాలకుల దోపిడిని ఎదుర్కొవచ్చన్నారు. మణిపూర్ ఆదివాసీలకు ప్రతి ఒక్కరు సంఘీభావం ప్రకటించాలన్నారు. రాష్ట ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు గిరిజన బంధు అమలు చేయాలని, రిజర్వేషన్లు అమలు చేయాలని, ఖమ్మం జిల్లాలో నూతన ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, నాయకులు కరపటి సీతారాములు, కరపటి రాంబాయి. సూరబాక ధనమ్మ, ఎరిపోతు భద్రయ్య, పోడుగు పెంటయ్య, కుర్సం శ్రీను, ఈసం వెంకటేశ్వర్లు, కల్తి రామచంద్రు, పూనెం బాబు, చరప వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా గంగమ్మ ఆలయ నిర్మాణం



**కారేపల్లి, ఆగస్టు 9, (మనం న్యూస్):** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో కారేపల్లి నుంచి డోర్నకల్ వెళ్ళు ప్రధాన రహదారి పక్కన సుబ్బయ్య కుంట సమీపంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో చందాదారుల సహాయ సహకారముతో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బుధవారం ఆలయ నిర్మాణ కర్త ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఆదెర్ల స్రవంతి పట్టుదల కృషితో సింగరేణి కాలరీస్ నిధులు నుంచి 24 లక్షల వ్యయంతో గంగమ్మ గుడి ప్రక్కన కళ్యాణ మండపం నిర్మాణ చేపడుతున్నామన్నారు. ఈ ప్రధాన రహదారి వెంట నిర్మిస్తున్న అమ్మవారి గుడి, కళ్యాణ మండపం కారేపల్లి తోపాటు మండల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణానికి సహకరించిన దాతలకు, కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించిన సింగరేణి కాలరీస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గృహ లక్ష్మి దరఖాస్తు తేదీని పొడిగించాలి

## గిరిజన నేత గుగులోత్ సురేష్ నాయక్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 9 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తు తేదీని పొడిగించాలని మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావుకి గిరిజన నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ వినతి పత్రం ఇచ్చారు. అన ంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హడావిడి చేస్తూ మూడు రోజులే తేదీని ఇవ్వడం వల్ల అనేక మంది అభ్యర్థులు దరఖాస్తు చేయలేకపోతున్నారని మండల రెవెన్యూ కార్యాలయంలో అనేకమంది అభ్యర్థులు క్యాస్ట్,ఇన్ కం సర్టిఫికెట్ కోసం తిరుగుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తుల తేదీని పొడి గించి ఇంటికి ఇచ్చే సాయాన్ని 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని అన్నారు

# ఆదివాసీల హక్కులకై పోరాడాలి

## – ఏఈడబ్ల్యూసిఏ లీగల్ అడ్వైజర్ మడకం శ్రీనివాస్
## – ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
## – మండల కేంద్రంలో భారీ ప్రదర్శన



**ఏన్కూరు, ఆగస్టు 9(మనం న్యూస్):** ఆదివాసీల హక్కులకై ప్రతి ఒక్కరు పోరాడాలని ఏఈడబ్ల్యూసిఏ లీగల్ అడ్వైజర్ మడకం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని కొమరం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయ నృత్యాలతో స్థానిక సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో వేల సంవత్సరాల క్రితం నుండే ఆదివాసీలు అడవిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు వలస వాదులు కాదని, మూల వాసులని స్పష్టం చేశారు. కొమరం భీమ్ జల్–జంగల్–జమీన్ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆదివాసీల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బోర్ర తిరపయ్య, మండల ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మాజీ ఎంపీపీ ముక్తి లక్ష్మినారాయణ, పెండకట్ల కృష్ణయ్య, ఆరెం రామయ్య, తెల్లం నరసింహారావు, వర్స నాగరాజు, సంగం నాగరాజు, పూసం సుధీర్, సర్పంచులు వర్స రాంబాబు, ముక్తి లక్ష్మినారాయణ, ఆరెం సుహాసిని, మల్కం వినోద్, కుషిన్ని రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బందు చెక్కుల పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



**మధిర, ఆగస్టు 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధవృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్న బీసీ బంధు చెక్కులను ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు లభ్యదారులకు అందజేశారు. మధిర వర్తక సంఘం కళ్యాణ మండపంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో మధిర నియోజకవర్గం లో 300 మందికి ఒక్కక్కరికి లక్ష రూపాయిల చొప్పున మంజూరు అయిన బిసి కుల వృత్తిదారులు అందుకని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ కుల వృత్తులు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి ఈ బీసీ బందు వర్తిస్తుందని, ఇది ఎవరింట్లో సొమ్ము కాదు అని అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు అందిస్తారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ.. ఇంత అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పాలించిన అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితం అయ్యారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు విరివిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని వివరించారు.కుల వృత్తులకు రుణాలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయంను లబ్దిదారులకు అందిస్తున్నామని చెప్పారు.నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు తెలిపారు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు.ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని, ఈ పథకం కోసం జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని వాటిలో దరఖాస్తులను అందజేయాలని చైర్మన్ కమల్ రాజ్ వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం క్రింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్,చింతకాని, మధిర,ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు జెడ్పిటిసిలు ,ఎంపీపీలు, సర్పంచులు ,ఎంపీటీసీలు ,అధికారులు, లబ్ధిదారులు ,మొదలగు వారు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాకు టీఎస్ యుటిఎఫ్ సంఘీభావం



**మధిర ఆగస్టు 9 (మనం న్యూస్):** తమ సమస్యల సాధన కోసం మధిర ఎంపీడీఓ కార్యాలయం ముందు బుధవారం నుండి ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నిరసన నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాకు లంచ్ విరామ సమయంలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మధిర మండల అధ్యక్షులు ఏ. వినోద్ రావు,పూర్వ జిల్లా కార్యదర్శి , ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణ రావు తదితరులు సందర్శించి, సందేశమిచ్చి వారి ధర్నాకు సంఘీభావం ప్రకటించారు.

# గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

## – తెలుగుదేశం డిమాండ్



**మధిర,ఆగస్టు9(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంస్వంత స్థలం వుండి ఇల్లు లేని పేదవారికి నిజంగా ఇళ్ళు కట్టించాలనే సంకల్పం, చిత్తశుద్ధి వుంటే, దరఖాస్తు పెట్టుకోవటానికి యింత తక్కువ వ్యవధి ఈ ప్రభుత్వం (ఆగస్టు 10 వ తేదీ) యిచ్చి వుండేది కాదని, ఇది వాస్తవంగా పేదోళ్లకు ఇళ్ళు కట్టే పథకమా లేకపోతే ఎన్నికలస్టంటు పథకమా, అన్న అనుమానం అందరిలో కలుగుతున్నదని టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి కిషోర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర టౌన్ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, ఆరోపించారు.ఆదాయ, కులధృవీకరణ పత్రాలు, భూమి హక్కు పత్రాలు, ఆధార్, రేషన్, బ్యాంక్ ఖాతా లకు సంబంధించిన నకళ్లన్నీ గృహలక్ష్మి దరఖాస్తుతోపాటు దాఖలుచేయాల్సివుంటుందని, ఆదాయ, కులధృవీకరణ పత్రాలకోసం మీసేవ లో పెట్టుకున్న దరఖాస్తులను గ్రామాలవారిగా, వార్డుల వారిగా క్షేత్రస్థాయిలో విచారణచేసి, నివేదికలు ఆన్ లైన్ లో పెట్టి, ఆయా పత్రాలు తిరిగి మీ సేవ ద్వారా దరఖాస్తుదారులకు చేరాలంటే కనీసం వారం రోజులు పడుతుందని తెలిపారు. ఇల్లు వస్తుందని ఆశతో, ఎక్కువసంఖ్యలో పేదవారు దరఖాస్తు పెట్టుకుంటారని, ఇంత తక్కువ వ్యవధిలో అన్నింటిని విచారించటం అధికారులకు సాధ్యపడదని,బ్యాంక్ ఖాతా ఎవరికైనా లేకపోతే జీరో అకౌంట్ తో ఖాతా ప్రారంభించి పాస్ బుక్ తీసుకుంటే దీనికి కొంతసమయం పడుతుందని, ఒరిజినల్ భూమి హక్కు పత్రాలు అందుబాటులో లేకపోతే, వాటికి సంబంధించిన నకళ్లు సంబంధిత శాఖాధికారులద్వారా తీసుకోవాలంటే మరికొంత కాలయాపన తప్పదని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల పేదవారికి దరఖాస్తుచేసుకోవటం సాధ్యపడదని, తూతూ మంత్రంగా నాలుగు యిళ్లు కట్టిచ్చి యిస్తే వాళ్లే పడుంటారనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం తక్కువ గడువు పెట్టి, ఎక్కువ దరఖాస్తులు రాకుండా ఎత్తుగడ వేసిందన్న అనుమానం ప్రజల్లో వుందని, కట్టిన నాలుగిళ్లని రాబోయే ఎన్నికల్లో ఎరగా చూపించి, ఈసారి వస్తే మళ్లీ కడతాం అని ఆశపెట్టి పేదోడి పేదరికాన్ని అడ్డంపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు కనీసం నెలరోజులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి, మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, మధిర రూరల్ మండలాధ్యక్షుడు మార్నీడి పుల్లావు, టిడిపి సీనియర్ నాయకులు పాశం రామనాథం, కోటేశ్వరరావు, నాగులవంచశ్రీను, గడ్డం మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



**మధిర,ఆగస్టు9(మనం న్యూస్):** అద్దంకి ఆరాధ్య ప్రజ్వల్ పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి అన్నయ్య అద్దంకి ఆశిష్ ప్రజ్వల్ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం ఫ్యామిలీ సభ్యుడుగా ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ అనాధ ఆశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న .. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దంకి రవికుమార్ నిర్మల జ్యోతి గారాలపట్టి ఆరాధ్య ప్రజ్వల్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించిన వారి అన్నయ్య ఆశిష్ ప్రజ్వల్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల జ్యోతి రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పల్లెనిద్రతో గిరిజన సమస్యలకు శాశ్వత పరిష్కారం

## -- రోట్టమాకురేవులో కాంగ్రెస్ శ్రేణుల పల్లె నిద్ర



**కారేపల్లి రూరల్, ఆగస్టు9 (మనం న్యూస్);** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లెనిద్రతో గిరిజన సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కనుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బోర్ర రాజశేఖర్ అన్నారు. మండల పరిధిలోని రొట్టమాకు రేవు గ్రామంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టింది. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోర్రా రాజశేఖర్ మాట్లాడుతూ గిరిజన పక్షన ఎప్పుడు నిలబడేది కాంగ్రెస్సే అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు నీటిమూటలుగా మిగిలిపోయాయని ఆరోపించారు. కేంద్రం, రాష్ట్రం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ గిరిజన విశ్వవిద్యాలయాన్ని అటకెక్కించారన్నారు. రాష్ట్రంలో 14 లక్షల మంది పోడు రైతులు ఉంటే నామ మాత్రంగా పోడు పట్టాలు పంపిణీ చేశారన్నారు.. కేజీ టు పీజీ విద్య అటకెక్కిందని గురుకులాలు లేక రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది గిరిజనులకు విద్య అందని ద్రాక్షగా మిగిలిపోయింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనులపై చిత్తశుద్ధి లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వింతనాటకాలు ఆడుతూ గిరిజనులను చిన్నచూపు చూస్తున్నాయన్నారు. ప్రజలందరూ వీటిని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని గిరిజనుల పక్షాన నిలబడి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. ఇందులో భాగంగానే పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, అజ్మీర్ నరేష్, బొర్రా స్వామి, గుగులోతు శ్రీను, వీరభద్రం, మల్లేష్ తదితులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

**దమ్మపేట, ఆగస్టు 9(మనం న్యూస్) :** దమ్మపేట ఆదివాసి నాయక పోడు సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం 41 మీటర్ల భారీ ఆదివాసి జెండాని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకపోడు సంఘము వాసులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆగస్టు 9న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజనులకు పోడు భూముల పంపిణీ చేయాలని ప్రతి మండల కేంద్రంలో గిరిజన భవనం నిర్మించాలని తీర్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకపోడు సంఘానికి చెందిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ సంఘాల బాధ్యులు పాల్గొనడం జరిగింది.



# ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలను సన్మానించిన ఐటిడిఏ పిఓ

**దమ్మపేట, ఆగష్టు 9(మనం న్యూస్) :** మండలం దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఏపీవో డేవిడ్ రాజ్, డిడి మళ్లే మ్మ ఆధ్వర్యంలో సన్మానించారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# అంబులెన్స్ సర్వీస్ లు పెంచాలి

**భద్రాచలం ఆగస్టు 9 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెం మండలానికి రెండు అంబులెన్స్ సర్వీసులు ఎప్పుడు సిద్ధంగా ఉండేలా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మెన్ కనుబుద్ధి దేవా డిమాండ్ చేసారు .గతంలో మండలంలో ఉన్న అంబులెన్సు మరమ్మాతులకు గురైన అధికారులు పట్టించుకోకుండా వదిలేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబులెన్స్ సర్వీస్ పునరుద్ధరణ పై కాంగ్రెస్ పార్టీ చేసిన ఉద్యమం ప్రభుత్వాన్ని కలిగించింది అన్నారు. ఈ క్రమంలో ఇటీవల దుమ్ముగూడెం మండలానికి నూతన అంబులెన్స్ సర్వీస్ ను అందించడం కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితం అన్నారు. కేవలం ఒక అంబులెన్సు ను మాత్రం మండలం లో ఏర్పాటు చేస్తే సరిపోదని అతిపెద్ద మండలం కావడంతో మారుమూల గ్రామాలు అధికంగా ఉన్నందున తక్షణమే వైద్య సదుపాయం అందాలంటే దుమ్ముగూడెం మండలానికి రెండు అంబులెన్స్ సర్వీస్ లను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు.



# అర్చకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

## గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్

**భద్రాచలం, ఆగస్టు 9( మనం న్యూస్):** ఏపీలో వైసీపీ నేతలు అన్ని వర్గాలపై దాడి చేయడం జరుగుతోంది. చివరకు ఆ తంతు దేవాలయాల దాకా రావడం శోచనీయం అని గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జుల రవి కుమార్ ఖండించారు.పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం పంచారామ క్షేత్రంలో ఆలయ చైర్మన్ భర్త అయిన కోడె యుగంధర్ ఉద్రేకంగా వ్యవహరిస్తూ, దేవాలయ సహాయ అర్చకుడు పాండ్రంగి నాగేంద్ర పవన్ శర్మ పై దాడి చేసి మెడలోని యజ్ఞోపవీతాన్ని సైతం తెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ తెలియజేశారు.దేవాలయ అభివృద్ధి కోసం పనిచేయాల్సిన ఆ దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ భర్త పూజారిపైనే దాడి చేయడం అతని అహంకారాన్ని తెలియ చేస్తోంది. ఈ విషయంలో దేవాదాయ శాఖ వారు అర్చక సంఘాలు ఐక్యంగా ఉండి అర్చకుని పై దాడి చేసిన వైసీపీ లీడర్ కోడె యుగంధర్ పై కఠిన చర్యలు తీసు కొనే వరకు తమ నిరసనను కొనసాగిస్తూ, దేవస్థానం చైర్మన్ ను కూడా ఆ పదవి నుండి తొలగించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేస్తోంది.

# తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**దమ్మపేట, ఆగష్టు 9(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట బదిలీపై నూతన తహసిల్దారుగా విచ్చేసిన ముజాయుద్దీన్ ను ప్రెస్ క్లబ్బు దమ్మపేట సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పాత్రికేయుల ఇండ్ల స్థలాలపై మాట్లాడటం జరిగింది దీనికి సానుకూలంగా తాసిల్దార్ ముజాహిద్దీన్ త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చైర్మన్ సి కె నాగార్జున వైస్ చైర్మన్ తోట మల్లేశ్వరరావు సెక్రెటరీ దస్తగిరి దర్శి పని కుమార్ గోళ్ళ గోపి ఎస్.కె గోరే పరిటాల రాము కొండ పర్వ వినోద్ గోపాలం తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసుల హక్కుల సాధనకై కృషి చేద్దాం

## ఘనంగా 30వ ఆదివాసి దినోత్సవం



**ఆళ్లపల్లి ఆగస్టు 9 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి రైతు వేదిక వరకు ఆదివాసీ సాంప్రదాయాలు, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కొమరం లక్ష్మణరావు(ఏ ఈ ఓ పినపాక)(అఖిలభారత ఆదివాసి వికాస పరిషత్) జెండా ఆవిష్కరణ చేయగా ఆదివాసి కమ్యూనిటీ హాల్ స్థలంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆదివాసి మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో కొమరం లక్ష్మణరావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, టీఎస్ టిటిఎఫ్ జిల్లా ఉప అధ్యక్షులు జోగా రాంబాబు, మాట్లాడుతూ ఆదివాసిల చట్టాల కోసం, హక్కుల కోసం ఎందరో వీరులు పోరాడి ప్రణాల త్యాగం చేయడం జరిగిందని, ఆదివాసి ప్రజల అభ్యున్నతికి ఆదివాసి సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, ఐక్యంగా పోరాడి హక్కులను పరిరక్షించుకోవాలని అన్నారు, ఆదివాసుల సంరక్షణ కొరకు ఐక్యరాజ్య సమితి 1994లో ఆగస్టు 9 వ తేదీన ఆదివాసి దినోత్సవం గా ప్రకటించిందని వారన్నారు. అనంతరం వనవిహార్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, కోఆపరేటివ్ చైర్మన్ గోగెల రామయ్య, కనితి కాంతారావు (ఏటిఏ), బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, బోడయ్యకుంట సర్పంచ్ పాయం వెంకటనారాయణ, గౌరబోయిన సుబ్బారావు, గొగ్గల వినోద్, ఏడూళ్ల రమేష్, ఈసం సాంబశివరావు, గొగ్గల గాదయ్య, కొమరం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం

## – టిఏజిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు



**పినపాక, ఆగష్టు 09(మనం న్యూస్ ) :** గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణకు మరో పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ నుండి పెట్రోల్ బంక్ వరకు కిలో మీటర్ మేర ఆదివాసీల సాంస్కతిక, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నృత్యాలు, ర్యాలీ నిర్వహించి ఆదివాసీల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజనోద్యమ నాయకుల చిత్రపటానికి పూలవమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కొమరం భీం విగ్రహానికి పూలవమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్, మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్ లు మాట్లాడుతూ ఆదివాసీ బ్రతుకులు నేటికి అభివృద్ధికి నోచుకోక పోగా ఇప్పుడు ఆదివాసీలను అడవి నుండి గెంటి వేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. అందుకోసమే నూతన అటవీ పాలసిని తీసుకొని వచ్చిందని, ఇదే అమలైతే ఆదివాసీలకు అడవిమీద హక్కు లేకుండా పోతుందన్నారు. భవిష్యత్తులో ఆదివాసులను అడవి నుండి గెంటయ్యబడతారని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో లక్ష కుటుంబాలు సర్వం త్యాగం చేస్తే నేటికీ పునరవాసం కల్పించకుండా గోదాట్లో ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్లో తెగల మధ్య చిచ్చుని, మతాల చిచ్చుగా బిజెపి మార్చి ఆదివాసీలను, ఆదివాసి మహిళలను మానభంగాలు హత్యలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రంలో జీవో నెంబర్ 3 రద్దు అయి చదువుకున్న యువత రోడ్డున పడ్డారన్నారు. ఈ ప్రభుత్వాలకు ఆదివాసుల అభివృద్ధి, చట్టాల మీద గౌరవం లేదన్నారు. ఇప్పటికైనా ఆదివాసి సమాజం మొత్తం ఉద్యమలోకి వస్తేనే హక్కులు కాపాడుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగాపురం సర్పంచ్ ఈసం భవతి, సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా కు అడ్డు కట్ట వేసేది ఎవరు ?

**బూర్గంపహాడ్ ఆగస్టు 9 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమ రవాణా. మాకు ఎవరు అడ్డు లేరు మేము ఎమైన చేస్తాా ఇసుక దందా దారులు కొన్ని రోజుల క్రితం పాల్వంచలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కింద కేసు పెట్టారు. బూర్గంపహాడ్ మండలా లో కనిపించని పీడీ యాక్టు ఎవరి అండ చూసుకుని అక్రమ రవాణా చేస్తున్నారు ఏ అధికారి వీరికి సహకారం అందిస్తున్నారు.అతివేగంతో దూసుకు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు రవాణా ట్రక్కు కి నెంబర్ ప్లేట్లు కూడా లేకుండ రోడ్ల పై వీర విహారం చేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు అంటూ మండల ప్రజలు విమర్శిస్తున్నారు.





# కొమరం భీం చిత్ర పటానికి విజయ్ గాంధీ ఘన నివాళి

**బూర్గంపహాడ్ ఆగస్టు 9 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామం లో ప్రధాన కూడలినందు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జాతి ముద్దుబిడ్డ ఆదివాసీ బాటసారి కోమరంభీమ్ చిత్రపటానికి బట్టా విజయ్ గాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ సీనియర్ నేతలు-పెద్దలు మారం వెంకటేశ్వరరెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పేటకు వంద పడకల ప్రభుత్వ హాస్పటల్

## ఎమ్మెల్యే మెచ్చాకు బిఆర్ఎస్ నాయకుల ధన్యవాదాలు



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 09(మనం న్యూస్):** అశ్వారావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావుకు బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట కు 100 పడకల హాస్పటల్ మంజూరీ జీవో ను మంగళవారం సీఎం కెసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మెచ్చా అందుకున్నారని తెలిపారు. అశ్వారావుపేట అభివృద్ధిలో మరో బలమైన పునాది వేసిన నాయకుడుగా ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు నిలుస్తున్నారని పేర్కొన్నారు. మెచ్చా మాటల మనిషి కాదని చేతల మనిషి అని మరోసారి రుజువు చేశారని తెలిపారు. అశ్వారావుపేట మండల ప్రజల చిరకాల కోరిక సెంట్రల్ లైటింగ్ ను మంజూరు చేయించారని, వెంటనే పనులను కూడా ప్రారంభించారని, అలాగే అశ్వారావుపేట లో విద్యార్థుల కోసం డిగ్రీ కాలేజీ మంజూరీ జీవో నీ తీసుకోవడమే కాకుండా నూతన అడ్మిషన్ లను కూడా ప్రారంభించారని తెలిపారు. ప్రతి పేదవాడికి కావలసిన ప్రధాన అంశాలు విద్యా, వైద్యం అని ఈ రెండిటినీ ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు. ప్రజల అవసరాల దృష్ట్యా మంజూరు చేపించారని తెలిపారు. డిగ్రీ కాలేజీ లో తాత్కాలికంగా జూనియర్ కాలేజీ నందు ఏర్పాటు చెపించారని, విద్యార్థులు డిగ్రీ విద్యా కొరకు దోస్త్ లో అప్లయ్ చేసుకోవాలని అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి తెలిపారు. అశ్వారావుపేట కు 100 పడకల హాస్పటల్ మంజూరీ చేసినందుకు ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు , జిల్లా అధికార పార్టీ ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు, అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపూ సంపూర్ణ, మండల నాయకులు తాడేపల్లి రవి, పేరయిగూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి బజారయ్యా, గుమ్మడివల్లి ఎంపిటిసి తిరుపతి రావు, మవిళ్ళవారీగూడెం పార్టీ ప్రెసిడెంట్ రామినేనీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## ఆదివాసి అభ్యున్నతకి కృషి చేయాలిః ఎంపీపీ రేగా కాళిక

**కరకగూడెం ఆగస్టు 9 (మనం న్యూస్):** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బట్టుపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ నాయకులు మండల ఎంపీపీ రేగా కాళిక పూలమాలవేసి నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో దద్దరిల్లి పోయింది. ఆదివాసీ నాయకులు,ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ. ఆదివాసీయులమై పుట్టినందుకు మన సాంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ మన హక్కుల కోసమై పోరాటాదిశగా అడుగులు వేయాలి అని వారు అన్నారు.మన ఉనికి చాటుటకు ప్రతి ఊర్లో, గుడాలల్లో ప్రతి గడపగడపకు మన ఆదివాసీ జెండా ఎగురావేయాలి అని తెలియజేసారు.ప్రభుత్వం 5వ షెడ్యూల్ ఏరియా లో ఆదివాసులకి ఉన్నటువంటి చట్టాలను అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీలు అందరు ఐక్యంగా ఉండాలని ఆదివాసీల అభ్యున్నతికై యువత ముందుండాలి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వారు తెలిపారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రేగ సత్యనారాయణ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, సర్పంచులు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు ఊకే గణేష్, ఆదివాసీ సంఘ సీనియర్ నాయకులు తోలేం రమేష్ కలం నాగేశ్వర రావు, కలం సాంబమూర్తి,కల్తీ రత్తయ్య, కల్తీ రాజేంద్రప్రసాద్ గ్రామంలోని ఆదివాసీ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ కేంద్రం ప్రారంభం

## పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ రవి కుమార్



**ఆళ్లపల్లి ఆగస్టు 9 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ కేంద్రాన్ని బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ చి. రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే వివిధ రకాల సేవలు పోస్ట్ ఆఫీసు లలో అందుబాటులో వచ్చాయని మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో 12 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లు ఉన్నాయి అన్నారు. పోస్ట్ ఆఫీస్ శాఖలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పొదుపు, లాంటి అనేక లాభదాయకమైన సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఆజాద్ క అమృత్ మహోత్సవంలో భాగంగా భారత ప్రభుత్వం తపాల శాఖ ద్వారా జాతీయ జెండాలను ప్రతి పోస్ట్ ఆఫీస్ నందు విక్రయిస్తునరని, జాతీయ జెండాను కేవలం 25 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో కానీ ప్రత్యక్షంగా కానీ పొందవచ్చు అని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు తప్పక వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐపీఓ ఇల్లందు డివిజన్ వి. సూర్యదేవ్, పోస్ట్మాస్టర్ గౌరవ శుక్లా, మెయిల్ ఓవర్ సెల్ ఎల్.లక్ష్మణరావు, స్థానిక ఎస్సై రతిష్, వ్యాపారవేత్తలు గౌరిశెట్టి శ్రీనివాస్, బూరుగడ్డ రాములు, తెలగాని శ్రీను, హఫీజ్ గౌరబోయిన సుబ్బారావు, ఆర్ఐ బుల్లిబబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# రెండో విడత దళిత బంధుకు దరఖాస్తులు

**ఆళ్లపల్లి ఆగస్టు 9 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత దళిత బంధుకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ పుండు మంజు భార్గవి ఎంపీడీవో ఎం రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 10వ తారీఖు నుండి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయని మండలంలోని ప్రతి ఒక్క అర్హులైన దళితులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, అప్లికేషన్ కు జత చేసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా డే సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (వ ు న ం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం బుధవారం చుంచుపల్లి మండలం ఎన్ కె నగర్ లో జరిగిన ఆజాదికా అమృత మహోత్సవం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు 'మేరమాటి-మేరా దేశ్' వారోత్సవాల సందర్భంగా బుధవారం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు, మాజీ సైనికుల, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన కుటుంబాలకు పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులైన సుదర్శన్ రావు మాజీ ఎమ్మెల్యే కుమార్తె ఆకుల రమాదేవి, ఆకుల గోవిందరావు దంపతులకు తమ్మిశెట్టి రాములు కుమారుడు తమ్మిశెట్టి వెంకట రామారావు మాజీ సైనిక్ ఉద్యోగి ఉపేందర్ రావ్, మాడపాటి సక్కుబాయిలను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు అసెంబ్లీ కన్వీనర్ టి నరేంద్రబాబు, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, పి. వేణువాసరావు పాల్గొన్నారు.




# ఆదివాసీల హక్కుల సాధనకు ఉద్యమించాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

**భద్రాచలం, ఆగస్టు 9( మనం న్యూస్ ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల సాధనకు ఉద్యమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి ముద్దుబిడ్డ, గిరిజనోద్ధారకుడు మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి స్మారక స్థూపానికి రాజుపేట గ్రామ పటేల్ కాకా భూపతిరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిపిఎం ఆధ్వర్యంలో రాజుపేటలోని ఆదివాసీలు, పేదలు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఆదివాసి లపై దాడులు పెరిగాయని, ఆదివాసీల మునగడే ప్రమాదంలో పడే చట్టాలను తీసుకువస్తున్నారని అన్నారు. గిరిజనులు తమ సంస్కృతి ,సాంప్రదాయాలను అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శులకు సభ్యులు నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి శాఖ కార్యదర్శిలు కాకా రమణ, డి రామకృష్ణ, కనక శ్రీ, కుంజా బుజ్జి గారి కుమార్తెలు మంగమ్మ, లాలమ్మ, స్థానిక ఆదివాసీ మహిళలు కాకా రాధ, పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడి సెకండ్ ఎంఎన్ఎంల నిరసన

### – రెగ్యులర్ చేసే వరకు ఉద్యమం ఆగదు
### – ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (మనంప్రతినిధి):** గత 15 సంవత్సరాల నుండి ఎన్ఎచ్ఎం లో రెండవ ఏఎన్ఎం గావిధులు నిర్వర్తిస్తున్న వారందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ, 32 రికార్డ్ లను ఆన్లైన్, ఆఫ్ లైన్ చేస్తూ ప్రభుత్వ టార్గెట్లను అన్నిటిని పూర్తి చేస్తున్నారని ఆయన తెలిపారు. కానీ ప్రభుత్వం వీరు చేస్తున్న శ్రమకు తగిన ఫలితం ఇవ్వడం లేదని అయన ఆవేదన వ్యక్తం చేశారు . ఎటువంటి పరీక్షలు లేకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని మేము పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నోటిఫికేషన్ ను విడుదల చేసిందన్నారు .అందుకు నిరసనగా ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఈ నెల న చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడితే మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టు చేసిన విషయాలను ప్రజల గమనించాలన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా ఈనెల 5 న అన్ని కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించడం కూడా జరిగిందని ఆయన తెలియజేశారు. 2018లో విడుదల చేసిన నోటిఫికేషన్ లో 30 శాతం మార్కులు వెయిటేజీ ఉండగా ప్రస్తుతం కేవలం 20 శాతం మాత్రమే ఇచ్చారని, వాస్తవానికి 40 శాతం మార్కులు ఇవ్వవలసి ఉందని




ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. హేతుబద్ధత లేని కారణంగా అట్టి నోటిఫికేషన్ ని రద్దుచేసి ఎటువంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ఎం అందరినీ రెగ్యులర్ చేయాలని ఆమే ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలో న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్టు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రెసిడెంట్ ఎండి సజ్జు బేగం , ప్రధాన కార్యదర్శి బానోత్ ప్రియాంక , బాలనాగమ్మ ,పార్వతి , వెంకటమ్మ , ఇందిర , తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి హెడ్డాఫీస్ లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (మనంప్రతినిధి) :** కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలను హెడ్ ఆఫీస్ లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఈ అండ్ ఉన్నఎం) ట్రాన్స్పోర్ట్ ఎస్.జగన్ మోహన్ రావు, ఎస్టి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు భాస్కర రావు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు గార్లు పాల్గొన్నారు , ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ జనాభా హక్కుల పరిరక్షణ, పురోగతి కోసం ప్రతి ఏడాది ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని, పర్యావరణ పరిరక్షణ వంటి అంతర్జాతీయ అంశాల మెరుగుదల కోసం ఆదివాసీలు చేస్తున్న సేవలు, కృషికి గుర్తింపుగా కూడా ఈ దినోత్సవాన్ని నిర్వహించు కొంటు న్నామని అన్నారు. ఆదివాసీల గురించి ఐక్యరాజ్యసమితి సందేశాన్ని వ్యాప్తి చేసేందుకు ఈ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనేందుకు వివిధ దేశాల ప్రజలను ప్రోత్సహిస్తున్నారని వివరించారు. సింగరేణిలో పని చేస్తున్న మరియు సింగరేణి వలన భూములు కోల్పోయిన గిరిజనులకు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ డైరెక్టర్ ఫైనాన్స్, డైరెక్టర్ పా, ఎన్. బలరాం కృషి వలన సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి బ్యాక్లాగ్ 665 ఉద్యోగాలు, పిడిఎఫ్ 300 మందికి ఉద్యోగాలను భర్తీ చేశామని, రోస్టర్ ప్రకారం గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్స్ మరియు పోస్టులను భర్తీ చేయటం లో కూడా రిజర్వేషన్ ప్రకారం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఈ అండ్ ఎం) ట్రాన్స్పోర్ట్ ఎస్.జగన్ మోహన్ రావు, ఎస్టి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు భాస్కర రావు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, చీఫ్ (ఈఈ అండ్ సిఎస్ఆర్) కవితా నాయుడు, హనరీ సెక్రటరీ మాధవన్ నాయక్, 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, డిజిఎం(పర్సనల్) అజయ్ కుమార్, డివై.పిఎం ఎల్ తిరుపతి, సుశీల్ కుమార్, శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, అధికారులు మరియు ఎస్టి అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరణ తేదీన పొడిగించాలి

**బూర్గంపహాడ్ ఆగస్టు 9 (మనం న్యూస్):** ఇంటికి 5.5 లక్షలు ఇవ్వాలి ఆదాయం కులం సర్టిఫికెట్లు తప్పనిసరి నిబంధనను ఎత్తివేయాలి గుడిస వాసులందరినీ అర్హులుగా గుర్తించాలి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గృహ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10వ తేదీని తుది గడువుగా నిర్ణయించడం సరికాదని గడువును పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ సిపిఐ (ఎంఎల్) న్యూడెవక్రసి కార్యదర్శి డి పున్నమి చంద్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కులం ఆదాయం సదరు ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జమ చేయాలనే నిబంధన లబ్ధిదారులను కుదించే చర్య అని విమర్శించారు. ఆ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.




తహసిల్దార్ కార్యాలయంలో కుల ఆదాయం పత్రాలు పొందాలంటే వారం నుంచి పది రోజులు పడుతుందని పేర్కొన్నారు కేవలం రెండు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని ధ్రువీకరణ పత్రాలు జత చేయమనడం దారుణం అని పేర్కొన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇంటి స్థలం ఉన్న వారికి 5.5 లక్షలు ఇస్తామని బిఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేదలను అదేవిధంగా గోదావరి ప్రభావతి ప్రాంతాలను కూడా ముడిసెలు వేసుకున్న నివాసులందరికీ కూడా ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. వారికి నివాస స్థల పత్రాలు ఇవ్వడంతో పాటు గృహలక్ష్మి పథకాన్ని ఇవ్వాలని కోరారు.

# ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 9 (మనంప్రతినిధి) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఈ రోజు కరుకొండ గ్రామం లక్ష్మీదేవీపల్లి మండలం లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ ఆగస్ట్ 9 న ఐక్యరాజ్య సమితి అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ను కాపాడటం కోసం ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని సూచించారు అందుకు గాను 1994 ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించారని అన్నారు. ప్రతి సంత్సరం ఆగస్టు 9 న ఐక్య రాజ్య సమితి ఒక శీర్షిక ప్రకటిస్తారని ఈ సారి 2023 ను ' స్వయం నిర్ణయాధికారం కోసం స్వదేశీ యువత మార్పు కు ఏజెంట్లు ' గా శీర్షిక వాతావరణ చర్య, న్యాయం కోసం అన్వేషణలో వారి అంకిత భావ ప్రయత్నాలను గుర్తిస్తూ యువత నిర్ణయం తీసుకోవటం లో పునరుద్ఘాటిస్తుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసీ యువత వారి హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని సూచించారు.పాలకులు ఆదివాసీలపై కపట ప్రేమ చూపిస్తూ ఆదివాసీ ప్రాంత వనరులను దోచుకోవడం కోసం అడవుల నుండి ఆదివాసీలను వెళ్ళ గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రయత్నం మానుకోవాలని లేకుంటే తుడుందెబ్బ అధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.హక్కులు చట్టాలు సాధించు కోవటం కోసం ఆదివాసీలు ఇకనైనా ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నంబర్ పోదేం రమాదేవి, ఈసాల దేవేందర్, ఈసం జయ, సనప భద్రమ్మ, పుసం శిరోమణి, మేకల జోగారావు,తెల్లం రాజమ్మ, లింగాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన మండల ప్రజాప్రతినిధులు



**దమ్మపేట, ఆగష్టు 9(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలోని లింగాలపల్లి జమీందారు బంజర గ్రామాల మధ్య ఉన్న 1458/1 సర్వే నంబర్లో గల భూములకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన పాస్ పుస్తకాలు ఇప్పటివరకు అందకపోవడంతో మండల ప్రజా ప్రతినిధులు బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంతోమంది రైతులు పాస్ పుస్తకాలు రాకపోవడం తో, సబ్సిడీ పథకాలు రైతుబంధు రాకే ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు దొడ్డకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, రెడ్డి మల్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# సొసైటీ అధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డికి హైకోర్టులో ఊరట



**కొత్తగూడెం/జూలూరుపాడు ఆగస్ట్ 9 (మనంప్రతినిధి):** జూలూరుపాడు సొసైటీ అధ్యక్షులు లేళ్ల వెంకట్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.వరంగల్లోని తెలంగాణ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ లేళ్ళ వెంకటరెడ్డి ప్రాథమిక సభ్యత్వం, మరియు జూలూరుపాడు ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం పదవి నుండి తొలగిస్తూ, ఆగస్టు 7 వ తేదీన కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర సస్పెన్షన్ను మంజూరు చేసింది. వెంకటరెడ్డి తీర్పు న్యాయవాది పి. సాథ్విక్ రెడ్డి సమర్పించిన లంచ్ మోషన్ పిటీషన్ పై, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఈ వ్యాజ్యాన్ని అత్యవసర విచారణకు స్వీకరించింది. న్యాయవాది పి. సాథ్విక్ రెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిష్న ఈ నెల 7 న ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వు సరికాదని హైకోర్టు గమనించి, ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వును తాత్కాలికంగా నిలిపివేసింది. జూలూరుపాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా లేళ్ల వెంకట్రెడ్డి కొనసాగుతున్నారు.వివరాల్లోకి వెళితే, జూలూరుపాడు ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న లేళ్ల వెంకటరెడ్డి ప్రాథమిక సభ్యత్వం మరియు చైర్మన్ పదవిపై అభ్యంతరాలను తెలుపుతూ వరంగల్ లోని తెలంగాణ కో – ఆపరేటివ్ ట్రిబ్యునల్ ను , జూలూరుపాడు సొసైటీ డైరెక్టర్ ఎల్లంకి సత్యనారాయణ ఆశ్రయించారు. మూడేళ్ల పాటు అనేక వాదోపవాదాలు కొనసాగిన తర్వాత సరైన ఆధారాలను సమర్పించకపోవడంతో, లేళ్ల వెంకటరెడ్డిని ప్రాథమిక సభ్యత్వం, మరియు జూలూరుపాడు ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం పదవి నుండి తొలగిస్తూ, ఆగస్టు 7 వ తేదీన కోర్టు తీర్పునిచ్చింది. అంతేగాక వెంకటరెడ్డిని పదవి నుంచి వెంటనే తొలగించి కొత్త చైర్మన్ ను ఎన్నుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ ను ఆదేశిస్తూ , క్లయింట్ అయిన ఎల్లంకి సత్యనారాయణకు లేళ్ల వెంకటరెడ్డి 10 వేల రూపాయల జరిమానాను చెల్లించాలని కోర్టు ఆదేశించింది. తనను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ వరంగల్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పుపై లేళ్ళ వెంకటరెడ్డి వెంటనే హైకోర్టులో అప్పీల్ చేసిన నేపథ్యంలో బుధవారం ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో జూలూరుపాడు సొసైటీ అధ్యక్షులుగా లేళ్ళ వెంకటరెడ్డే కొనసాగనున్నారు.